STR-5-TE

# అంచలంచలుగా ప్రకటన గ్రంధ వివరణ - కార్యక్రమం 5

**అనౌన్సర్:** నేడు ప్రతీ నలుగురు క్రైస్తవులలో ఒకరు క్రీస్తు తమ జీవిత కాలంలో వస్తాడని నమ్ముతున్నారు. భవిష్యత్తును గురించి ఆసక్తితో ఉన్న మనందరికీ ప్రకటన దేవుని సదేశం. క్రీస్తు చివరగా బోధించిన సంఘారోహణ, రెండవ రాకడ, అంత్య తీర్పు వంటి ముక్యమైన అంశాలతో పాటు, సాతానుకు, అంత్య క్రీస్తుకు అబద్ధపు బోడలను అనుసరించే వారికి చివరికి ఏమి జరుగుతుందో ఈ ప్రకటన గ్రంధం చెబుతుంది. మహా శ్రమల కాలంలో, అర్మగిద్దోను యుద్ధంలో, రెండవ రాకడలో యేసు భూమికి తిరిగి వచ్చినప్పుడు, భవిష్యత్తులో ఏమి జరుగు తున్నదో యేసు ఈ గ్రంధంలో తెలియజేస్తున్నాడు. ఈ గ్రంధంలో ఆయన సహస్రాబ్ది గురించి, మానవులందరూ ఎదుర్కోను అంత్య తీర్పును గురించి, ప్రజల కొరకు చేసిన నిత్య ప్రణాలికల గురించి తెలుపుతున్నాడు.

ఈ రోజు దేవుడు మన భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేసిన విషయాల్ని మీరు అర్థం చేసుకొనేలా ప్రకటన గ్రంధంలో ఆయన చెప్పిన సంగతులను విడమరిచి వాటిలోని మర్మములను మీకు వివరించబోతున్నాము. జాస్ ఆంకెర్బర్గ్ షో లోని ఈ ప్రత్యేక కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : స్వాగతం మనమీరోజు అర్మగిద్దోను యుద్ధము గురించి చర్చించబోతున్నాము. వెయ్యేండ్ల గురించి మహా ధవళ సింహాసన తీర్పు గురించి, నిత్య భవిష్యత్ గురించి చర్చిద్దాం. ప్రకటన గ్రంధం యేమని చెబుతుంది? ఈయన ప్రసంగాన్ని మీరు తప్పకుండా వినాలి. ఈయన పేరు డా. జిమ్మీ డేయంగ్,

జర్నలిస్టుగా 1993 నుండి యెరూషలేములోని పరిస్థితుల్ని గురించి వ్రాస్తున్నారు. అప్పట్నుంచి ఇశ్రాయేలు ప్రధాన మంత్రులుగా పనిచేసిన వారందరు ఈయనకు తెలుసు- అందరినీ ఇంటర్వ్యూ చేశారు. మధ్య ఆశియాలో నాయకులకు పరిచయిస్తుడు. అంతే కాక ఇతడు బైబిలు పండితుడు. ఇతనికి బైబిలు క్షుణ్ణంగా తెలుసు అనే సంగతిని ఇప్పుడు చూడబోతున్నారు. ఇప్పుడు మేమేమి చెప్పబోతున్నామంటే, మీరు అర్థము చేసుకునేలా ప్రకటన గ్రంథమును  సారముగా చెప్పబోతున్నాము. ఈ పుస్తకం గురించిమీరు  భయపడాల్సిన పనిలేదు. దేవుడు అనేక వివరాల నిచ్చాడు. ఒకే సంకల్పాన్ని బట్టి ఇది బైబిలులో ఉన్నది. అదేమిటో జిమ్మీ వివరిస్తాడు. జిమ్మీ ఇక్కడ మూడు స్తంభాల నుంచాడు మూడు గుర్తులకు సూచనలు. ప్రకటన గ్రంథంలో కాలక్రమాను సారంగా జరిగే సంఘటనలను వాటి భావాన్ని తెలుసు కోడానికి ఈ స్తంభాలు ఉపయోగపడతాయి. ఆ విషయాలు తెలియజేయండి.

డా. జిమ్మీ డేయోంగ్:   మంచిది మూడు ప్రధాన సంఘటల్ని గురించి చెప్పారు. సంఘారోహనము, క్రీస్తు రాకడ, శిక్షలు, మహా ధవళ సింహాసన తీర్పు, ప్రకటన గ్రంథంలోని మూడు ప్రధాన సంఘటనలను సూచించేందుకు మనకు కార్యక్రమంలో ఈ మూడు స్తంభాలు ఉపయోగ పడతాయి. సంఘారోహనము 4:1 లో ఉంటె 4:2 నుండి 19:10 వరకు 16 అధ్యాయాలు ఏడేండ్ల మహా శ్రమల కాలాన్ని వివరిస్తున్నాయి. ఈ స్థంభం యేసు రెండవ రాకడను సూచిస్తున్నది. పందొమ్మిదో అధ్యాయం 11 నుండి ఇరవైయవ ఆదాయం వరకు మొదటి వెయ్యేండ్ల పాలనను గురించి చెబుతున్నది. ఇది వెయ్యేండ్ల పరిపాలనను గురించి చెబుతుంది. యేసు ఈ వెయ్యేండ్లలో భూమిని పరిపాలిస్తాడు మరియు అదే సమయములో సాతాను భందింప బడుట వలన భూమిపై శాంతి యుంటుంది. చివరి స్తంభము, ప్రకటన గ్రంథంలోని మూడు స్తంభాములలోని చివరి స్తంభము

మహా ధవళ సింహాసన తీర్పును తెలియజేస్తుంది, ప్రకటన 20:11-15. ఆతరువాత నిత్యత్వము, నూతన ఆకాశము, నూతన భూమి మరియు నూతన యెరూషలేము.

సంఘం ఎత్తబడిన తర్వాత ఆరవ అధ్యాయం ఏడు తీర్పులు మూడు భాగాలుగా ప్రారంభమౌతాయి.ఏడు ముద్రల తీర్పులు  ఏడు బూరల తీర్పులు, ఏడు పాత్రల తీర్పులు, ఈ ఇరవై ఒక్క తీర్పులు, ఏడేండ్ల శ్రమల కాలం కొనసాగుతున్న కొద్ది మరింత తీవ్రంగా మారిపోతుంటాయి. మొదటి మూడున్నర సంవత్సరాలు అబద్దపు సంఘ నేపధ్యంలో సాగుతుంది. ప్రకటన 17 లో మొదటి ముద్ర విప్పబడుతుంది. అతడే కలంత్యక్రీస్తు, అతడు తెల్లని గుఱ్ఱంపై తలపై కిరీటంతో చేతిలో విల్లుతో వస్తాడు బాణాల్లేవు, అంటే ఈ ఏడేండ్ల శ్రమల కాల ప్రారంభంలో అతడు లోకంలో శాంతి నెలకొలుపుతాడన్నమాట. దానియేలు 9:27 లో చెప్పబడిన శాంతిని అతడు నెలకొల్పడముతో ఈ ఏడేండ్ల శ్రమల కాలము ప్రారంభమౌతుంది. రెండవ ముద్రతో ఎఱ్ఱని గుఱ్ఱంపైన ఒక వ్యక్తి లోకంలోకి వస్తాడు. అనేక దేశాలు ఒకటిగా కలుస్తాయి, రష్యా, ఇరాన్, ఆఫ్గనిస్తాన్, పాకిస్తాన్, ఇతియోపియా, సొమాలియా, సుడాన్, సిరియా, ఈజిప్టు, టర్కీలను గురించి చెబుతున్నాము. సౌదీ అరేబియా, లేబానోను గురించి చెబుతున్నాము. ఇశ్రాయేలు దేశములోని యూదా ప్రాంతముకు వ్యతిరేకముగా యుద్ధానికి సమాయత్తమయ్యే దేశాల గురించి చెబుతున్నాము. ఈ కార్యక్రమము ప్రసారమౌతున్న సమయములో కూడా అలా జరగడము మీరు గమనించగలరు.

డా. జాన్ ఆంకర్ బర్గ్:    :  మీరు చెప్పిన దేశాలు యుద్ధానికి సమాయత్తమౌతున్నాయని మీకు ఎలా తెలుస్తుంది?

డా. జిమ్మీ డేయోంగ్:   ఈ దేశాల్ని గురించి బైబిలు నిర్దిష్టంగా చెబుతున్నది. ఇశ్రాయేలు మీదికి యుద్ధానికి వచ్చే రెండు దేశాలు, సిరియా ఈజిప్టుల గురించి దానియేలు 11:40-45 చెప్తున్నది. ఇతర అనేక దేశాలు, యెహెజ్కేలు 38, కీర్తనలు 83 లో ఉన్నాయి. దేవుని వాక్యంలోని ఈ అధ్యాయాలు, అంత్యదినాలలో ఇశ్రాయేలు మీదికి వచ్చే దేశాల గురించి ఆ పరిస్థితుల గురించి చెబుతున్నది.

డా. జాస్ ఆంకర్ బర్గ్:   :  మనం ముద్రల తీర్పులు, బూరల తీర్పులు, పాత్రల తీర్పుల గురించి ఇక్కడ మాట్లాడుకున్నాం. ఈ అంశం చివరి భాగంలో ఒక చక్కని సంగతి ప్రకటన 16:12-16 లో ఉన్నది. "అపవాది, సర్వాధికారియైన దేవుని దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయవలెనని హెబ్రీ భాషలో అర్మగిద్దోనను చోటుకు వారిని పోగుచేసెను" అని వ్రాయబడి యున్నది. ఐతే లోకమంతటా ఉన్న రోజులను పోగుచేయడమనే మాటకు ఇక్కడ అర్థం ఏమిటి? ఇది త్వరగా జరుగుతుందా?

డా. జిమ్మీ డేయోంగ్:   ఇది త్వరగా జరిగే అవకాశముంది. యందుకింత కచ్చితంగా చెబుతున్నానో వివరిస్తాను. ఎందుకంటే శ్రమ కాలంలోని చివరి మూడున్నర సంవత్సరాలలో బాబులోను నేపద్యంగా పనులు జరుగుతుంటాయి. ఇదే ఈనాటి ఇరాక్ ఇదే ప్రపంచ ఆర్థిక, రాజకీయ, ప్రభుత్వ సంస్థగా అంత్యక్రీస్తు అధికారిగా యుండి పాలించనున్న ప్రపంచ ప్రధాన కేంద్రము. ఇది దేశాల సైన్యాలు సమకూడునట్లు చేస్తుంది.

మీరు ఒక్క క్షణం క్రితం చెప్పిన వాక్య భాగం, ఆరవ పాత్ర తీర్పు జరిగే కాలంలో, వివరణ కొరకు వాడబడింది, తూర్పు దేశాలు యెరూషలేములో కూడు కుంటాయి. ఇక్కడ మొదట చెప్పబడిన దేశాలు సమావేశమౌతాయి. ఐతే దానికి ముందుగా యూఫ్రటీసు నదీ తీరాన పట్టణం, ఈ బాబులోను నగరం - నాలుగువేల ఇదొందల యేండ్ల చరిత్ర కలిగిన నగరం- ఇక్కడ నోవాహు మనుమడు నిమ్రోదు ఏర్పాటుచేయ తలంచిన ఒకే ప్రపంచ

ఆర్థిక, రాజకీయ, ప్రభుత్వ సంస్థగా ఈ రాజ్యాలలో ఏర్పాటు చేసిన వ్యవస్థ మహా శ్రమల కాలంలోని చివరి మూడున్నర సంవత్సరాల కాలంలో అమలులోకి వస్తుంది.

16 అధ్యాయం 17 వచనం తర్వాత చివరి ప్రాంత తీర్పు వివరాలు ఉన్నాయి, 21 తీర్పులలో ఇరవై ఒకటవ తీర్పు అమలులోకి వస్తుంది. అంత్యక్రీస్తు రాజధానిగా నగరంగా చేసుకున్న ఈ బాబులోను నగరం. అప్పుడు నాశనం చేయబడుతుంది. ప్రపంచ సంయాలు యెరూషలేములో పోగుచేయబడుతాయి. అర్మగిద్దోను యుద్ధంకంటే అర్మగిద్దోను దండయాత్ర మంచి పదంగా ఉంటుంది.

ఆ వంద దేశాలు ఒక్కొక్క దానిలో పది లక్షల సైనికులు ఉన్నారు. యేరూషలేములో కూడుకునే వంద మిలియనుల సైనికుల గురించి చెబుతున్నాము. యెహోవా, ఒలీవ కొనపైకి దిగగా, జెకర్యా 14:4, కొండనదిమికి విడిపోయి, ప్రపంచ దేశాలు కొండ లోయలోకి పోయేలా దారి ఏర్పడుతుంది. ఈ మాటలు యెజ్రాయేలు లోయను సూచిస్తున్నాయి. కర్మెలు పర్వతమున్నది, మోరియా పర్వతమున్నది ఈ పర్వతాల మధ్యనున్న వెయ్యి చెదరపుమైళ్ళ వెడల్పైన లోయలో అర్మగిద్దోను యుద్ధం జరుగుతుంది. ఇక్కడ మరోసంగతి, వంద మిలియనుల సనికులు అక్కడికి వెళ్లి యేసుక్రీస్తుతో పోరాడేందుకు అక్కడ చాలినంత స్థలమున్నది.

యేసు తిరిగి వచ్చి ఒక దేవాలయాన్ని నిర్మిస్తాడు ఆ దేవాలయం లోంచి వెయ్యేండ్ల రాజ్య పరిపాలన చేస్తాడు కనుక దాన్ని మొదట నిర్మిస్తాడు , యెహెజ్కేలు 40-46. యెజ్రెయేలు లోయకు వెళ్లి మాట్లాడగా వారు చనిపోతారు. ఆయనెలా చంపుతాడో నాకు తెలియదు 'చనిపొండి' అంటాడేమో. ప్రకటన గ్రంథం 14 అధ్యాయం 19,20 వచనాలు అర్మగిద్ధోను వద్ద యుద్ధం జరుగునప్పుడు గుఱ్ఱాలలోనుండి సైనికుల లోనుండి రక్తం వెలుపలికి ప్రహవించింది. గుఱ్ఱాల కళ్లాల కన్నా 176 మైళ్ళ ఎత్తువరకు ప్రవహించింది. మీ వద్ద వంద

మిలియనుల సనికులు యున్నట్లైతే, ఇది కేవలం ఉదాహరణ దీనికి వాక్యాధారాలు లేవు- ఐతే లెక్కల్ని చాలా తగ్గించి చెబుతున్నా- ఇంత మంది శరీరలోంచి రక్తం ప్రవహిస్తే, 78 కోట్ల లీటర్ల రక్తం ప్రవహిస్తున్నదన్నమాట. అనగా 176 మైల్లలోని ప్రతీ అడుగుకు 65 లీటర్ల రక్తం ప్రవహిస్తుంది. ఇది యెజ్రెయేలు లోయనుండి 176 మైళ్ళు ప్రవహించడ మంటే ఈ అర్మగిద్దోను ప్రాంతము, దేవుడు ప్రకటన 12:6 లో చెప్పిన తన ప్రజలకు రక్షణగా ఉంచిన పెట్రా అనే ప్రాంతమైనకు అంత దూరముగా యుంటుంది. అక్కడికి వెళ్లి ప్రజల్ని కూడగట్టుకుని, వారిని ఆయన యొర్దాను లోయలోనుండి, ఒలీవల కొండకు వణుక వైపు మార్గము గుండా కిద్రోను లోయకు అడ్డంగా, తూర్పు ద్వారం గుండా దేవాలయంలోకి తీసుకు వస్తాడు. ఈ యూదులు ఆయన్ను ప్రభువుగా రక్షకునిగా అంగీకరిస్తారు, జెకర్యా 13:9, ఆయన దేవాలయములోకి వచ్చి కూర్చుని, భవిష్యత్తులో (ఆ రోజున) అతి పరిశుద్ధ స్థలంలో రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా పరిపాలిస్తాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : సరే ఇప్పుడొక చిన్న విరామం తీసుకుందాం తిరిగి వచ్చిన తరువాత యేసు రెండవ రాకడలో వచ్చి భూమిని వెయ్యేండ్లు పరిపాలిస్తాడనే సత్యాన్ని చర్చించుకుందాం. వెయ్యేండ్ల పరిపాలనలో ఏమి జరుగుతుంది? యేసుక్రీస్తు భూమిపైన ఏంచేస్తాడు? ఏమిమారుతుంది? ఆ మార్పుల వలన మనం మహా ధవళ సింహాసన తీర్పులోకి, నిత్య భవిష్యత్తులోకి ఎలా వెళ్ళగలం? చూస్తూనే యుండండి తిరిగి వచ్చిన తరువాత ఈ సంగతుల్ని చర్చిద్దాం.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది మేము మళ్లీ వచ్చాం. అంచెలంచలుగా ప్రకటన గ్రంథాన్ని మీకు వివరించనున్నాం. మరి జిమ్మీ, మనం అంశంలో ఎక్కడున్నామో చెప్పండి. యేసు క్రీస్తు రెండవ రాకడలో

భూమికి తిరిగి వచ్చి వెయ్యేండ్లు రాజ్యాన్ని స్థాపించడం గురించి మాట్లాడుకుంటున్నాం. వెయ్యేండ్ల పరిపాలన కాలంలో ఆయన ఏంచేస్తాడు? మునుపటి అంశాలను సంగ్రహంగా చెప్పండి.

**డా. జిమ్మీ డేయోంగ్:** ఈ మూడు స్తంభాలు సూచిస్తున్న మూడు ప్రధాన సంఘటనలను గురించి చెప్పుకున్నాం. సంఘం ఎత్తబడటం ఏడేండ్ల మహా శ్రమల కాలం, యేసు భూమికి తిరిగి రావడం వెయ్యేండ్ల సంవత్సరాల రాజ్య పరిపాలన మహా ధవళ సింహాసన తీర్పు, తవాత నిత్య భవిష్యత్తు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది. మమ్మల్ని అర్మగిద్దోను యుద్ధానికి తీసుకు వచ్చారు ఇప్పుడు యేసు తిరిగి వచ్చి జయిస్తాడు, ఆయనిప్పుడు భూమికి తిరిగి వచ్చాడు. ఇప్పుడేమౌతుంది?

**డా. జిమ్మీ డేయోంగ్:** ఆయన భూమికి తిరిగి వచ్చి దేవాలయాన్ని నిర్మిస్తాడు యెహెజ్కేలు 40-46 అధ్యాయాలలో 202 వచనాలలో మెసయ్య దేవాలయాన్ని గురించిన వివరణ ఉన్నది - ఐతే అరణ్యంలో ఇశ్రాయేలీయులు తిరిగులాడుతున్న ఒక గుడారమున్నది దానికి ముందు యెరూషలేములో రెండు దేవాలయాలుండేవి. మొదటి గుడారంగాని, ఆ రెండు దేవాలయాలు కానీ యెహెజ్కేలు 40-46 లోని దేవాలయాన్ని పోలిలేవు. యేసు, జెకర్యా 6: 12 ఉన్నట్లుగా దేవాలయాన్ని నిర్మిస్తాడు, జెకర్యా 6:13 ప్రకారం ఆయన దేవాలయంలోంచి పాలిస్తాడు.

ఇది వెయ్యేండ్ల పరిపాలనా కాలం. యూదులకొక రాజునిస్తానని ఆరాజు పాలన క్రింద ఒక రాజ్యం నడుస్తుందని, దేవుడు యూదా ప్రజలకు వాగ్దానం చేశాడు. యేసుక్రీస్తును దేవుడు రాజుగా ఇస్తానన్నాడు. ఐతే యూదులు యేసును తిరస్కరించారు. దేవుని రాజ్యం భూమికి తప్పక వస్తుంది. మనమున్న లోకమే దేవుని రాజ్యమని కొందరంటున్నారు, ఇది దేవును రాజ్యం కాదు. యేసు ఇప్పుడు సింహాసనంపైన లేడు. దేవుని కుడి

పార్శ్వమున ఉన్నాడు. హెబ్రీ పత్రిక 1,8,12 అధ్యాయాలు యేసు మనకోసం దేవుని కుదిపార్శ్వమున విజ్ఞాపన చేస్తున్నాడంటున్నాయి. ఒక రోజున, అతి సమీపంలోనే కావచ్చు, అర్మగిద్దోను యుద్ధం ముగిసిన తరువాత, క్రీస్తు తండ్రి వద్దనుండి రాజ్యాన్ని అందుకుంటాడు, వెయ్యేండ్లు ఆయన భూమిని పరిపాలించి రాజ్యమేలుతాడు. జాస్ శాంతి నిండిన కాలమది సింహం గొర్రె పిల్లతో పండుకుంటుంది. ఇంకా మనకు తెలియని సంగతులు దీనిలో అనేకమైనవి ఉన్నాయి. తెలియనివని ఎందుకన్నానటే. పాలన కాలాన్ని గురించి బైబిలు ఎక్కువగా చెప్పడం లేదు. విశ్వసించిన యూదులు అన్యులు మామూలు శరీరాలతో, మహా శ్రమల కాలంలో నుండి వెలుపలికి వస్తారని వాక్యం చెబుతుంది. వారు హతసాక్షులవ్వారు వారు వెయ్యేండ్ల రాజ్యంలోకి ప్రవేశిస్తారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది దేన్నీ గురించి మాట్లాడదాం, క్రీస్తు తిరిగి వచ్చే కాలాన్ని చర్చిద్దాం. ఆ వెయ్యేండ్ల పాలనలోకి వెళ్లేందుకు ముందు, అంత్యక్రీస్తుకి, క్రూరమృగానికి, సాతానుకు అప్పుడు ఏమౌతుందో ప్రజలు తెలుసుకో దలచారు. క్రీస్తు రెండవ రాకడలో వచ్చినప్పుడు ఏమౌతుంది?

**డా. జిమ్మీ డేయోంగ్:** అర్మగిద్దోను యుద్ధం వద్ద, ఆ యుద్ధం ముగిసిన తరువాత ప్రకటన 19 అధ్యాయం అంత్యక్రీస్తు, అబద్ధ ప్రవక్తలు అగ్ని గుండంలో పడవేయ బడతారు వెయ్యేండ్ల పరిపాలనలో వారు అక్కడే ఉంటారు. యేసు క్రీస్తు ద్వారా పంపించ బడిన దూత వచ్చిన సాతానును బంధించి, అగాధంలో పడవేయగా అతడు వెయ్యండ్ల పాలనలో అక్కడే పడియుంటాడు. ప్రభువు వెయ్యేండ్ల పాలించేలా సతానుకు ఇలా జరుగుతుంది. ఇక్కడ దేవుడే రాజుగా పాలిస్తాడు. ఆకాలంలో మరెవ్వరికీ హక్కులు ఉండవు. మనమాయన్ను సేవించాలి, అదే ఆయన ప్రణాళిక. ప్రభువుగా రక్షకునిగా క్రీస్తును ఎరిగిన మనం, ఆయనకు వధువుగా ఆయనతో పరిపాలిస్తాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మీరిప్పుడన్న మాట చాలా ముఖ్యమైనది. నిజమేమిటంటే కొందరు ప్రజలు విశ్వాసులుగా మారి వెయ్యేండ్ల పరిపాలనా కాలంలోకి ప్రవేశిస్తారు. ఐతే మహా శ్రమల కాల ప్రారంభదశలో భూమిపైనున్న విశ్వాసులందరూ పరమున కెత్తబడతారు. మరియు శ్రమల కాలములో ఇద్దరు సాక్షుల వలన రక్షింపబడిన 1,44,000 యుంటారు.

వీరు క్రీస్తు రెండవ రాకడకు ముందు అంత్యక్రీస్తు చేతిలో చంపబడకుండా తప్పించుకున్నవారు. మనము మారినట్లుగా మారన ప్రజలు, మన మప్పుడు పరలోకంలో ఉంటాం; మనం మారిపోయాం, మనవి నూతన శరీరాలు, మనము పెండ్లాడము, పెండ్లికియ్య బడము- నిజానికి వెయ్యేండ్ల పరిపాలలో యుండు ప్రజలకు శరీరాలుంటాయి. వాళ్లకి పిల్లలుంటారు వారు పెద్దవాల్లవుతారు, అంతేకాక దేవుడు వారికి ఎంపిక చేసుకోను అధికారమును కూడా ఇస్తున్నాడు.

**డా. జిమ్మీ డేయోంగ్:** నిజమే, దీనికి కారణం, ఉదాహరణకు, ప్రకటన గ్రంధం ఇరవైయ్యవ అధ్యాయం 7,8,9,10 వచనాలు, సాతాను చేరలోనుంది విడిపించబడి క్రీస్తును ప్రభువుగా తమ రక్షకునిగా నిజముగా అంగీకరించక కేవలము నమ్ముచున్నామని చెప్పేవారిని పోగుచేస్తాడు. ఆ వెయ్యేండ్లు ముగిసిన తరువాత సాతాను విడిపించబడి వారందర్నీ వెతికి క్రీస్తుపైన చివరి యుద్ధానికి వారిని యెరూషలేములో పోగుచేస్తాడు. సారాంశం - ఇది నిజమైన యుద్ధం కాదు, యేసు ఘటసర్పం తలను చితకదొక్కి, అగ్ని గంధకములో పడదోస్తాడు, అక్కడ అంత్యక్రీస్తు అబద్ద ప్రవక్త ఉన్నారు. తర్వాత మహా ధవళ సింహాసన తీర్పు జరుగుతుంది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఐతే మహా ధవళ సింహాసన తీర్పులో ఏమి జరుగుతుంది? అక్కడ ఎవరుంటారు? ఎవరికి తీర్పు? వివరాలు యెక్కన్నుంచి వస్తాయి? వారికి అప్పుడు ఎమిజరుగుతుంది?

డా. జిమ్మీ డేయోంగ్: యేసు ఇక్కడ తీర్పు తీరుస్తాడు. యోహాను 5:22 దేవుడా భాధ్యతను యేసు కిస్తాడు. మహా ధవళ సింహాసనంపై ఆయనే తీర్పు తీరుస్తాడు. యేసుక్రీస్తును ప్రభువుగా రక్షకునిగా అంగీకరించని ప్రజలకు తీర్పు తీర్చబడుతుంది. నరకంలో ఘోరచిత్రహింసలను అనుభవిస్తున్న ఈ ప్రజలు తీర్పు కోసం మహా ధవళ సింహాసనం ముందుకు తీసుకుని రాబడతారు.

ఐతే ఈ మహా ధవళ సింహాసనం ఎక్కడ ఉన్నది? మనకు సరిగ్గా తెలియదు. "భూమ్యాకాశములు పారిపోయెను మహా ధవళ సింహాసనమును చూచితిని " సింహాసన మెక్కడఉన్నను క్రీస్తే తీర్పు తీరుస్తాడు. క్రీస్తును తిరస్కరించిన వారికి తీర్పు తీర్చబడుతుంది. రెండురకాల పుస్తకాల్ని తెరుస్తాడు, జీవగ్రంధంతో పాటు పుస్తకాలు బహువచనం. వారి పేరులు జీవగ్రంధంలో వ్రాయబడక పోతే వారు అగ్నిగుండంలో త్రోయబడతారు. ఆ పుస్తకాలలో వ్రాయబడిన తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందుతారు. మహా ధవళ సింహాసనం ముందు వారికి తగిన విధంగా శిక్షలు వేయబడతాయి. "పురుగు చావని, అగ్ని ఆరని" నరకంలోని అగ్ని గంధకములోకి ఆయన్ను తిరిస్కరించిన వారు త్రోయబడతారు. ఇది యేసుక్రీస్తు చెప్పిన మాట, నా మాట కాదు. యేసు ఈ మాటను మార్కు 9 లో చెప్పాడు. ఇది భయంకర తీర్పు కాలం. క్రీస్తును తిరస్కరించిన వారికి ఈ రెండవ మరణ మనేది సంభవిస్తుంది.

ఇది నన్ను మనల్ని, జాస్, మనందరినీ, మన ప్రియులలో ఎందరు యేసుక్రీస్తును అంగీకరించలేదో వారందరికీ మహా ధవళ సింహాసన తీర్పును గురించి చెప్పి వారిని హెచ్చరించేలా పురికొల్పాలి. తప్పిపోయిన ప్రజలు మాత్రమే ఇక్కడ నిలబడి యుంటారు. తమ ఇష్టం ప్రకారమే అక్కడ నిల్చున్నారు. దేవుడు వారికెలాంటి పనిని అప్పగించలేదు ఇది భయంకర తీర్పుకాలం, అంతేకాక, ఇది చరిత్రకు అంతం. ఆదియందు దేవుడు ....

సృష్టించాడని వాక్యమున్నది. దాంతో చరిత్ర మొదలైంది. ఇది చరిత్రకు అంతం, తర్వాత నిత్య భవిష్యత్తులో కెళతాం.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : కొత్త ఆకాశం, కొత్త భూమిని గురించి చెప్పండి.

డా. జిమ్మీ డేయోంగ్: కొత్త ఆకాశం, కొత్త భూమి, ఇదెంతో అద్భుతంగా ఉంటుంది. యెషయా గ్రంథం 65,66 అధ్యాయాలు కొత్త ఆకాశం, కొత్త భూమిని గురించి వర్ణించాయి. కనుక ఇది ప్రకటన గ్రంథంలో కొత్తగా చెప్పిన విషయంకాదు. కనీ 21వ అధ్యాయం, 2 పేతురు 3 అధ్యాయాలు - ఈ పాత భూమిని గురించి, పాపముతో నలిపివేయబడిన పాత భూమి, ఆకాశాల గురించి చెబుతున్నాయి. దీనిలో మొదటి, రెండవ, మూడవ ఆకాశాలున్నాయి. మూడవ ఆకాశంలో దేవుడుంటాడు గుర్తించుకోండి, ప్రకటన గ్రంథం 12వ అధ్యాయం 10వ వచనం సతానుడు రాత్రి పగలు దేవుని సింహాసనం ముందు నిల్చుని మనపై నేరం మోపుతాడని, మన తప్పులను ఎత్తిచూపుతాడని చెబుతున్నది. నిజమే, యేసు అక్కడ మనకోసం విజ్ఞాపన చేస్తున్నాడు. అనగా మూడవ ఆకాశం శాపగ్రస్తమైనది, దాన్ని కాల్చివేయాలి. దేవుడు కొత్త ఆకాశాన్ని, కొత్త భూమిని నిర్మిస్తాడు పునరలంకరించాడు. అప్పుడు కొత్త యెరూషలేమును చూస్తాం.

కొత్త యెరూషలేము వివరణ 21,22 అధ్యాయాల్లో ఉన్నది. కొత్త యెరూషలేము వివరణకు మరో ఇదు కార్యక్రమాలు కావాలి. ఇది ఎంతో అద్భుతమైన స్థలం. 1500 మైళ్ళ ఎత్తు, అదే పొడవు, వెడల్పు. బంగారపు వీధియున్నాయి. ప్రజలు భంగారపు వీధులంటారు. బంగారపు వీధులు అక్కడ లేవు, 21 అధ్యాయం బంగారపు వీధి అంటుంటే; 22 అధ్యాయం బంగారు వీధి అంటున్నది. ఎందుకనగా మనమందరం కొత్త యెరూషలేముకు వెళ్ళినప్పుడు రాజవీధిలో నివసిస్తాము.

అది భూమిపై నుండదు ఎందుకంటే ప్రభువు దేవాలయం యెరూషలేములో యుంటుందని యెహెజ్కేలు చెబుతున్నది. ప్రకటన 21:22 కొత్త యెరూషలేములో దేవాలయము లేదని దేవుడును, యేసును అక్కడున్నారని చెబుతున్నది. పన్నెండు ముత్యాల గుమ్మాలు, ఉత్తరాన మూడు, తూర్పున మూడు, పడమరన మూడు, దక్షిణాన మూడు ఉంది వాటిపై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రాల పేర్లు కలిగియున్నాయి. నలుమూలల్లోంచి వచ్చిన యూదులు కొత్త యెరూషలేములో ప్రవేశిస్తారు. ఈ నగరం భూమికిపైన ఎక్కడో ఉంటుంది. మనం క్రీస్తుతో అక్కడ నిత్యకాలం జీవిస్తాం.

ఇంకా చెప్పాలని ఉంది భవిష్యత్తులో జరగబోయే గొప్ప సంగతుల వివరణ ఇది. అంతేకాక, మనమా కాలంలో ఆయనను సేవిస్తాం. మనమాయనను ఆరాధిస్తాం. పరిశుద్ధులందరితో సహవాసంలో కలుసుకుంటాం, యేసు ప్రకటన గ్రంధంలో వివరాలను ముగిస్తూ, యోహానుకు దేవదూత ద్వారా ఇలా చెప్పించాడు. ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. ఈ గ్రంధంలోని ప్రవచన వాక్యములను గైకొనువాడు ధన్యుడు. ఆయన మరల చెప్పాడు, "ఇదిగో త్వరగా వచ్చుచున్నాను ఇచ్చుటకు... జీతము నావద్ద ఉన్నది". కనుక మనమేం చెయ్యాలో మనకు తెలుసు. యేసుక్రీస్తు న్యాయ తీర్పు సింహాసనం వద్ద మనం అందుకునే ఫలితాలనుబట్టి, మనం ఆయనను సేవిస్తూ, ఆయనను ఆరాధిస్తూ ఆయనతో సింహాసనంలో ఉంటూ, సదా ఏమిచెయ్యాలనేది నిర్ణయింపబడుతుంది.

చివరి సంగతి, మరొక 'ఇదిగో' అనే మాట యున్నది. మొత్తం మూడు ఉన్నాయి. యేసు మూడవసారి చెప్పాడని, యోహాను చెబుతున్నాడు. "ఇదిగో, త్వరగా వచ్చుచున్నాను. ప్రభువైన యేసూ రమ్ము ".

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : జిమ్మీ, అద్భుతాంశాలను చెప్పారు. ప్రియులారా ప్రకటన గ్రంధంలోని విషయాలను తెలుసుకుంటూ, భవిష్యత్తును గురించి దేవుడు మనకు తెలియజేసినా ముఖ్యాంశాలను మీకు

వివరించాము. ఐతే, జిమ్మీ, ప్రకటన గ్రంధాన్ని త్వరత్వరగా వివరించుట వలన మీ మనసులలో ప్రకటన గంధం గురించి కొన్ని సందేహాలు తలెత్తియుంటాయని నేను భావిస్తున్నాను. తర్వాతి కార్యక్రమంలో ఆ ప్రశ్నలకు జవాబులు చెప్పని యున్నాము కనుక తప్పక చూడండి. చెప్పబడిన విషయాలలోంచి తలెత్తిన ప్రశాలకు జవాబులు చెప్పమని ఆయనను అడగబోతున్నాము కనుక తప్పక వచ్చేవారం కార్యక్రమాన్ని చూడండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org